


# డంకీ దారిలో.. వెంటాడే చెరలో

చేతులకు సంకెళ్లు.. కాళ్లకు బేడీలతో కనిపిస్తున్నా.. వాళ్లేం నేరస్థులు కారు. అమెరికాలో అడుగుపెట్టాలని అందమైన కలలు కన్న స్వాప్నికులు. అర్హతలను, అవకాశాలను ఆఖరికి పేదరికాన్ని కూడా లెక్కచేయని సాహసవంతులు. కొండలు, అడవులు, నదులను దాటుకుని ముందుకు సాగిన యోధులు. నా అనే వాళ్లు లేకపోయినా పరాయిగడ్డమీద ఒంటరి పోరాటం చేసిన ఆశావహులు. అమెరికా కాదు పొమ్మంటే కలలు ఛిద్రమై, కాళ్ల కింద నేల కదిలిపోయి... గోడకు కొట్టిన బంతిలా ఉన్నచోటికే తిరిగివచ్చేసిన విధి వంచితులు. అడుగడుగునా మోసాలకు గురై సర్వం కోల్పోయిన బాధితులు. రేపటి బతుకుతెరువు ప్రశ్నార్థకంగా మారిన దురదృష్టవంతులు. అమెరికా డాలర్ల వేటలో డంకీ రూట్‌లో వెళ్లిన వాళ్లిప్పుడు చెదిరిన కలలకు నిజమైన నమూనాలు.

.. డా|| పార్థసారథి చిరువోలు